www.prajasakti.com
ప్రజాశక్తి



వార్డులో మున్సిపల్ కమిషనర్ తనిఖీ

ప్రజాశక్తి - భీమవరం టౌన్

స్థానిక భీమవరం పురపాలక సంఘం పరిధిలో గల 35వ వార్డ్‌ను మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి ఆదివారం తనిఖీ చేశారు. పారిశుధ్యపరమైన అంశాలను ఆయన వార్డ్ శానిటేషన్, సానిటరీ ఇన్‌స్పెక్టర్‌తో కలిసి తనిఖీ చేశారు. అదేవిధంగా మంచినీటి సరఫరా సజావుగా జరిగేలా, ఎక్కడా కూడా మంచినీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్‌తో పాటు డిఇ, అప్పలరాజు, ఎఇ కృష్ణమూర్తి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ సూర్యనారాయణ రాజు, వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



తనిఖీలో మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి

రుణాలివ్వని బ్యాంకులు..!



కౌలురైతుల పట్ల బ్యాంకర్ల చిన్నచూపు

పంటరుణాల మంజూరులో నిర్లక్ష్యం

పశ్చిమలో రూ.30 కోట్లు, ఏలూరు జిల్లాలో రూ.85 కోట్లు మాత్రమే

రెండు జిల్లాల్లో 70 శాతం వ్యవసాయ సాగు కౌలురైతుల చేతుల్లోనే

ప్రభుత్వం దృష్టిసారిస్తే అన్నదాతకు న్యాయం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

కౌలు రైతుల పట్ల బ్యాంకులు చిన్నచూపు చూస్తున్నాయి. పంట రుణాలిచ్చేందుకు ససేమీరా అంటున్నాయి. మమ అన్నట్లు కొద్దిపాటి రుణాలిచ్చి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఇప్పటి వరకూ రెండు జిల్లాలో కౌలు రైతులకు మంజూరైన రుణాల పరిస్థితిని చూస్తే ఇట్టే అర్థమవుతోంది. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలో మూడు లక్షల మంది కౌలు రైతులు ఉన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రూ.నాలుగు లక్షలకుపైగా ఎకరాల్లో వరిసాగు జరుగుతుండగా 70 శాతం సాగు కౌలురైతులే చేస్తున్నట్లు అధికారిక లెక్కలే చెబుతున్నాయి. గత వైసిపి ప్రభుత్వం కౌలు రైతుల పట్ల అత్యంత నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించింది. కౌలు చట్టంలో మార్పులు చేసి కనీసం కౌలు కార్డులు సైతం అందకుండా చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఎన్నికల్లో కౌలు రైతులకు న్యాయం చేస్తామంటూ కూటమి నాయకులు హామీ ఇచ్చారు. పశ్చిమలో 84 వేల మందికి, ఏలూరు జిల్లాలో 70 వేల మంది కౌలు రైతులకు కౌలు కార్డులు జారీ చేసేందుకు టార్గెట్లు తీసుకున్నారు. ఈ ప్రకారం చూస్తే ఇంకా దాదాపు లక్షన్నర మందికి కౌలు కార్డులు అందే పరిస్థితి లేకుండా పోయింది. కార్డులు జారీచేసిన రైతులకు కూడా రుణాల మంజూరు సక్రమంగా లేకుండా పోయింది. ఏలూరు జిల్లాలో ఇప్పటి వరకూ 13 వేల మంది కౌలు రైతులకు రూ.85 కోట్లు, పశ్చిమలో ఐదు వేల మందికిపైగా రైతులకు రూ.30 కోట్లు బ్యాంకుల ద్వారా పంట రుణాలు అందించినట్లు లెక్కలు చెబుతున్నాయి. 70 శాతం వ్యవసాయం సాగుచేస్తున్న కౌలురైతులకు ఇచ్చిన రుణాలు అత్యంత దారుణంగా ఉన్నాయి. రెండు జిల్లాల్లో వ్యవసాయ రుణప్రణాళికలో భాగంగా పంట రుణాల కింద రూ.వేల కోట్లు ఇస్తున్నట్లు అధికారులు ప్రకటనలు గుప్పిస్తున్నారు. అందులో ఒక శాతం కూడా కౌలు రైతులకు రుణాలుగా బ్యాంకులు అందించడం లేదు. పంట రుణం అనేది సాగుచేసే రైతులకు మాత్రమే అందించాలి. భూయజమానికి పంటేతర రుణం ఇవ్వాలి. బ్యాంకులు ఆ విధంగా నడుచుకోవడం లేదు. సాగుచేయని భూయజమానులకే పంట రుణాలు అందిస్తున్నాయి. సాగుచేస్తున్న కౌలురైతులకు మొండిచేయి చూపిస్తున్నాయి. రైతు సంఘం నాయకులు ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఎన్నిసార్లు వినతులిచ్చినా పరిస్థితిలో మాత్రం మార్పురావడం లేదు. గతేడాది కౌలురైతులకు కొద్ది మొత్తంలో రుణాలు అక్టోబర్‌లో మంజూరు చేశారు. ఆ రుణాలనే ఇప్పుడు మళ్లీ రీషెడ్యూల్ చేయాలని బ్యాంకులు చూస్తున్నాయి. కొత్తగా కౌలురైతులకు రుణాలిచ్చేందుకు మాత్రం ముందుకు రావడం లేదు. ప్రభుత్వం బ్యాంకర్లపై ఒత్తిడి తెస్తే తప్ప కౌలురైతులకు పంటరుణాలు అందే పరిస్థితి కనిపించడం లేదు. వారం, పది రోజుల్లో కౌలురైతులకు పంటరుణాల కార్యక్రమాన్ని ఒక డ్రైవ్‌గా చేపట్టాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం అందుకు సంబంధించిన చర్యలు తీసుకుంటేనే వాస్తవ సాగుదారులకు మేలు జరుగుతోంది.

ఇ-క్రాప్‌లో కౌలురైతుల పేర్లు చేర్చితేనే న్యాయం

కౌలు రైతుల పేర్లను ఇ-క్రాప్‌లో చేర్చితేనే న్యాయం జరిగే పరిస్థితి కనిపిస్తోంది. పంట రుణాలుగానీ, దెబ్బతిన్న పంటలకు పరిహారం, బీమా గానీ, ఇ-క్రాప్ ఆధారంగానే ప్రభుత్వం అందిస్తోంది. ఇ-క్రాప్‌లో సాగుచేసే రైతుల పేర్లు కాకుండా భూయజమానుల పేర్లను అధికారులు నమోదు చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయశాఖ అధికారులపై భూయజమానులు ఒత్తిడి తెచ్చి మరీ తమ పేర్లు నమోదు చేయించుకుంటున్నారు. కౌలురైతుల పేర్లు నమోదు చేస్తే అధికారులతో ఘర్షణలు దిగుతున్న పరిస్థితి నెలకొంది. ఇ-క్రాప్‌లో కౌలురైతుల పేర్లు నమోదు చేసేవిధంగా ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేయాలని అంతా కోరుతున్నారు. కౌలు రైతులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతు సంఘాలు కోరుతున్నాయి.




మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కృష్ణయ్య

శ్రీరామమూర్తి జీవితం ఆదర్శనీయం

సంస్మరణ సభలో మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాశక్తి - పాలకొల్లు

వలవల శ్రీరామ మూర్తి జీవితం ఆదర్శనీయమని రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులోని అంబేద్కర్ భవనంలో ఆదివారం సిపిఎం జిల్లా సీనియర్ నేత వలవల శ్రీరామమూర్తి సంస్మరణ సభలో మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు. ఈ సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా, సిపిఎం నేతగా, రైతు ఉద్యమనేతగా ఆయన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. ఉపాధ్యాయ వృత్తిని వదిలి సమసమాజ స్థాపన కోసం సిపిఎంలో చేరారని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో శ్రీరామ మూర్తితో పాటు తాను రైతు పోరాటంలో పాల్గొన్నట్లు చెప్పారు. యలమంచిలి మండలంలో రెండో పంటకు బ్యాంక్ కెనాల్ ద్వారా సాగునీరందించాలని పోరాటం చేశామని తెలిపారు. అలాగే శ్రీరామ్మూర్తి ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరందించాలని పోరాటం చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయన పేరును ఏదో ఒక పథకానికి పెడుతుందని ప్రకటించారు. తాను పోరాటం చేయడమే కాకుండా యలమంచిలి మండలంలో రైతులకు సాగునీరందించేందుకు అధిక ప్రాధాన్యతిస్తామన్నారు. తాను వామపక్ష భావాలతో ఎదిగిన వాడినేనని మంత్రి చెప్పారు. శ్రీరామ్మూర్తి కళ్లు ఇరువురికి దానం చేయడం, మొత్తం బాడీని వైద్య విద్యార్థుల పరిశోధనకు ఇవ్వడం అభినందనీయమన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు

శ్రీరామమూర్తి సేవలు స్ఫూర్తిదాయకం : ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు

ఉపాధ్యాయ వృత్తికి శ్రీరామమూర్తి చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు చెప్పారు. కేవలం ఉపాధ్యాయునిగా కాకుండా సమాజంలో విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్ర గురించి ఆయన పాటుపడే వారని చెప్పారు. ఇంకా ఎక్కువ మందికి సేవ చేయాలనే ధ్యేయంతో సిపిఎంలో చేరారని, ఆయన ఎందరో ఉత్తమ విద్యార్థులను, ఉపాధ్యాయులను తయారు చేశారని చెప్పారు. రైతాంగ పోరాటం, సాహిత్య రంగం ఇలా అన్ని రంగాల్లో తొమ్మిది దశాబ్దాల పాటు అందించిన సేవలు ఎనలేనివన్నారు. అనంతరం శ్రీరామమూర్తిపై పాట పాడి అందరినీ ఆకట్టుకున్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా అన్ని రంగాలనూ కేంద్ర ప్రభుత్వం ప్రయివేటీకరణ చేసుకుపోతోందని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి.కృష్ణయ్య చెప్పారు. శ్రీరామమూర్తి ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టి పెట్టినప్పుడు రూ.20 లక్షల కోట్ల ఆదాయం రాగా ప్రస్తుతం రూ.40 లక్షల కోట్లకు పెరిగిందని, ఉదయం టీ, టిఫిన్ నుంచి రాత్రి పడుకునే ముందు భోజనం వరకూ అన్నింటిపైనా జిఎస్‌టి దోపిడీ చేస్తోందని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఎ దిగుపాటి రాజగోపాల్, మాజీ ఎంఎల్‌సి మేకా శేషుబాబు, సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి, సిపిఎం పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతకాయల బాబూరావు, జెవిఎన్ గోపాలన్, ఛాంబర్ కార్యదర్శి కెవి.సీతారాం, యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి గోపీమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎకెవి.రామభద్రం, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు విజయరామరాజు, సోమరాజు, కె.శ్రీదేవి, వి.కనకదుర్గ, ఐద్వా జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ, సిపిఎం సీనియర్ నేతలు జవ్వాది శ్రీనివాస్, కౌరు పెద్దిరాజు, కేతా సూర్యారావు, ఆకుల హరేరామ్, పెన్మెత్స సుబ్బరాజు పాల్గొన్నారు. శ్రీరామమూర్తి కుమారులు రామకృష్ణ, రవీంద్రను బలరాం సభకు పరిచయం చేశారు. వారు పార్టీలో చేరాలని జిల్లా కమిటీ ఆహ్వానించింది.



ప్రజాశక్తి ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కృష్ణయ్య, నేతలు

ప్రజాశక్తి ప్రత్యేక సంచిక ఆవిష్కరణ


ప్రజాశక్తి దినపత్రిక నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తుందని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య చెప్పారు. ఆదివారం అభ్యుదయవాది, అమరజీవి వలవల శ్రీరామమూర్తిపై ప్రచురించిన ప్రజాశక్తి ప్రత్యేక సంచికను ఆయన విడుదల చేశారు. ఈ ఆయన సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని పత్రికలూ పార్టీ పత్రికలయ్యాయని, ప్రజలకు ఉపయోగపడే సమాచారం, ప్రజా సమస్యలు వెలికితీసే పత్రికలు కరువయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.బలరాం, మాజీ ఎంఎల్‌ఎ దిగుపాటి రాజగోపాల్, యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి గోపీమూర్తి, సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, కేతా సూర్యారావు, శ్రీరామమూర్తి కుటుంబ సభ్యులు రామకృష్ణ, రవీంద్ర పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన మంత్రి నిమ్మల రామానాయుడు ప్రజాశక్తి ప్రత్యేక సంచికను ఆసక్తిగా కాసేపు చూశారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లాలో 736 మంది స్వయం సహాయక సంఘాల లఖ్ - పతి దీదీలకు రూ. 90.51 కోట్ల రుణాల పంపిణీ - కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

స్వయం సహాయక సంఘాల లఖ్ - పతి దీదీలకు మంజూరు చేస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని అన్ని రంగాల్లో ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ప్రధాని మోడీ 'లఖ్-పతి దీదీ' కార్యక్రమం కింద మహిళలను సత్కరించే కార్యక్రమంలో మహారాష్ట్రలోని జెల్గాన్ నుంచి పాల్గొన్నారు. భీమవరం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ నాగరాణి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని వీక్షించిన అనంతరం మాట్లాడారు. లఖ్ - పతి దీదీ కార్యక్రమాన్ని దేశ ప్రధాని నరేంద్ర మోడీ తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కింద స్వయం సహాయక సంఘాల సభ్యులను లక్షాధికారులను చేయాలని, వారిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశమన్నారు. ప్రత్యేకంగా వ్యవసాయ రంగంలో కూడా మహిళలు ఆదాయాన్ని పెంపొందించుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే రూ.లక్ష నుంచి రూ.10 లక్షల వరకూ రుణాన్ని ఉపయోగించుకుని జీవనోపాధి పెంచుకునేలా చూడాలని, భారీ, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మహిళలకు అనువైన రంగంలో అభివృద్ధి సాధించేందుకు ఉన్న అవకాశాలను ఉపయోగించుకోవాలన్నారు. జిల్లాలో 736 స్వయం సహాయక సంఘాల సభ్యులైన లఖ్ - పతి దీదీలకు రూ.90.51 కోట్ల బ్యాంకు రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. జిల్లాకు 3,517 లఖ్ - పతి దీదీల లక్ష్యం కేటాయించడం జరిగిందన్నారు. బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, ఉన్నతి సామాజిక పెట్టుబడి నిధి (సిఐఎఫ్‌ఎస్) ద్వారా లఖ్ - పతి దీదీలకు ఆర్థిక సహాయం అందించి స్థిరమైన జీవనోపాధి కల్పించి లఖ్- పతి దీదీ కావడానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పండ్లతోటల పెంపకం, చేపల పెంపకం, పశు సంవర్ధక శాఖ, వ్యవసాయ శాఖ, రైతు సాధికార సంస్థ, నాబార్డు, పరిశ్రమల శాఖలు సమన్వయం చేసుకొని లఖ్ - పతి దీదీలకు ఆర్థిక సహాయం చేసి మెరుగైన జీవనోపాధి కల్పించి నిర్దేశించిన లఖ్ - పతి దీదీలకు లక్షాధికారులను చేయడం జరుగుతుందన్నారు. అనంతరం రూ.90.51 కోట్ల చెక్కులు స్వయం సహాయక సంఘాల మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ జె.ఉదయ భాస్కర్‌రావు, డిఆర్‌డిఎ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డిఆర్‌డిఎ సిబ్బంది పాల్గొన్నారు.



మహిళలకు చెక్కును అందజేస్తున్న కలెక్టర్ నాగరాణి

అందరికీ ఒపిఎస్ అమలు చేయాలి

ప్రజాశక్తి - భీమవరం టౌన్

2004 తరువాత ఉద్యోగంలో చేరిన ఉద్యోగ, ఉపాధ్యాయులుకు సిపిఎస్ స్థానంలో కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రకటించిన యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్(యుపిఎస్) విధానంలో కూడా ఉద్యోగి నుంచి 10 శాతం వాటా మినహాయింపు ఉంటుందని చెప్పటం సరికాదని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన జిల్లా అధ్యక్షుడు జి.ప్రకాశం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తాము అడిగేది ఉద్యోగి నుంచి మినహాయింపు లేకుండా పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని కోరుకుంటున్నామని అన్నారు. అనగా ఓల్డ్ పెన్షన్ స్కీమ్(ఒపిఎస్) ఉద్యోగ, ఉపాధ్యాయులు అందరికీ అమలు చేయాలని కోరుకుంటున్నామని పేర్కొన్నారు.

22 నుంచి సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు

సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం

ప్రజాశక్తి - నరసాపురం

సెప్టెంబర్ 22, 23, 24 తేదీల్లో మొట్టమొదటిసారిగా నరసాపురంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం తెలిపారు. నరసాపురం సిపిఎం కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అల్లూరి శత వర్ధంతిని పురస్కరించుకుని జిల్లాలో ఈ సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించిందన్నారు. మూడు రోజులు పాటు జరిగే ఈ సమావేశాలకు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులతో పాటు రాష్ట్ర ముఖ్య నాయకులంతా హాజరవుతారన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపైనే ఈ సమావేశాల్లో చర్చించడం జరుగుతుందన్నారు. చివరిరోజు భారీ బహిరంగ సభ ఏర్పాటు ఉంటుందన్నారు. ప్రధానంగా విభజన చట్టంలో హామీలు, గత ప్రభుత్వం ప్రజలపై మోపిన పన్నుల భారం, రాష్ట్రంలో మూతపడిన పరిశ్రమలు నిరుద్యోగం, విద్యార్థుల సమస్యలపై చర్చించడం జరుగుతుందని బలరాం చెప్పారు. రాబోయే రోజుల్లో సిపిఎం చేయబోయే ఉద్యమాలు కోసం ఈ సమావేశాల్లో చర్చిస్తారన్నారు. ప్రజా సమస్యలపై సిపిఎం నిరంతరం పోరాడుతుందన్నారు. రాష్ట్ర కమిటీ సమావేశాలను ప్రజలందరూ జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కౌరు పెద్దిరాజు, సిపిఎం నరసాపురం పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు, సిపిఎం నరసాపురం మండల కార్యదర్శి జల్లి రామ్మోహన్ రావు, సిపిఎం నాయకులు పొన్నాడ రాము, నోముల కొండ, బొక్కా శ్రీనివాస్, కవురు శ్రీను పాల్గొన్నారు.

నగదు రహిత లావాదేవీలు పెంచే దిశగా చర్యలు

జిల్లా కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

స్త్రీనిధి రుణాల చెల్లింపులకు నగదు రహిత లావాదేవీలను పెంపొందించే దిశగా చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ చదవాలవాడ నాగరాణి తెలిపారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్లో స్త్రీనిధి రుణాల రికవరీ నిమిత్తం 60 పేటిఎం మిషన్లను సిసిలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్త్రీనిధి బ్యాంక్ రోజురోజుకు ఆర్థికశక్తిగా ఎదుగుతుందన్నారు. స్త్రీనిధి రుణాలు మంజూరు కింద ఆర్థిక సంవత్సరం రూ.120 కోట్లు లక్ష్యం కాగా, నేటి వరకు 6,249 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.50 కోట్ల రుణాలను మంజూరు చేసి మహిళల జీవనోపాధితోపాటు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడుతుందన్నారు. 99 శాతం లోన్ రీ పేమెంట్ నమోదు కావడం ఎంతో గొప్ప విషయం అన్నారు. గ్రామ సంఘం సమావేశాలు ఏర్పాటు చేసి రుణ వాయిదాలను స్త్రీ నిధి బ్యాంక్‌కు జమ కావడంలో జాప్యాన్ని నివారించేందుకు, నగదు రహిత లావాదేవీలు జరిపేందుకు చర్యల్లో భాగంగా పేటియం మిషన్లను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ జె.ఉదయభాస్కరరావు, డిఆర్‌డిఎ పీడీ ఎమ్ఎస్ఎస్.వేణుగోపాల్, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ ఎం.నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

డయాలిసిస్ కేంద్రం ఏర్పాటుకు ఆలోచన

మంత్రి నిమ్మల రామానాయుడు

పాలకొల్లు: గత టిడిపి ప్రభుత్వంలో మహిళా వార్డులకు ఎసిలు పెట్టామని, గత 5 సంవత్సరాల వైసిపి పాలనలో వీటిని నాశనం చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ఆదివారం పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పాత బిల్డింగ్ పరిస్థితి అధ్వానంగా ఉందని, ఈలోపు నూతన బిల్డింగ్‌లో కొన్ని వార్డులు నడపాలని ఆలోచిస్తున్నట్లు చెప్పారు. టిడిపి హయాంలో రూ.12.5 కోట్లు చంద్రబాబు మంజూరు చేస్తే వైసిపి నేతలు కేవలం 50 పడకల ఆసుపత్రి సౌకర్యాలు మాత్రమే కల్పించారని, అయితే తిరిగి తాము వంద పడకల సౌకర్యాలతో బిల్డింగ్ మారుస్తున్నట్లు తెలిపారు. పాలకొల్లులో డయాలిసిస్ కేంద్రం ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నట్లు చెప్పారు. నరసాపురం, భీమవరం తణుకులలో ఉన్నా.. పాలకొల్లుకు గత వైసిపి హయాంలో ఏర్పాటు చేయలేదని చెప్పారు. పలువురు రోగులను ఆయన పలకరించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవికుమార్ పాల్గొన్నారు.



ఆసుపత్రి పరిశీలనతో చిన్నారిని ఎత్తుకున్న మంత్రి

తెలుగు భాషాభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషిచేయాలి

బ్రోచర్ ఆవిష్కరణలో ఎంఎల్‌ఎ అంజిబాబు


ప్రజాశక్తి - భీమవరం టౌన్

ఈనెల 26 నుంచి 29వ తేదీ వరకు నిర్వహించే తెలుగు భాషా దినోత్సవ వేడుకల బ్రోచర్‌ను ఎంఎల్‌ఎ పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు) ఆదివారం ఆవిష్కరించారు. తెలుగు భాష ఔన్నత్యం యుగాంతం వరకు చెరగని ముద్ర, తెలుగు భాషాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంఎల్‌ఎ అన్నారు. అమరావతి శాసనాల్లో తెలుగు లిపి ఉండటం గొప్ప విశేషమని, తెలుగు భాషోద్యమ నాయకులు గిడుగు రామమూర్తి ధన్యజీవి అని, అటువంటి తెలుగు భాషా దినోత్సవ వేడుకలను నాలుగు రోజులపాటు నిర్వహించడం అభినందనీయమని ఎంఎల్‌ఎ తెలిపారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఈనెల 26న కెజిఆర్‌ఎల్ కళాశాలలో ప్రారంభ సభ, 27, 28 తేదీల్లో విద్యార్థులకు పోటీలు, 29న ముగింపు కార్యక్రమాన్ని ఎంఎల్‌ఎ క్యాంప్ కార్యాలయంలో 24 మంది పండితులకు సత్కారం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషాభివృద్ధి సంఘం నాయకులు కలిగొట్ల గోపాల శర్మ, టిడిపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వరరావు, విజ్జురోతి రాఘవులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

భీమవరం టౌన్: బిపి, షుగరు, ఫిట్సు, పెరాలసిస్ రోగులకు జిబిఆర్ ఫౌండేషన్ సహకారంతో ఉచిత రెగ్యులర్ మెడికల్ క్యాంపు ఆదివారం పుచ్చలపల్లి సుందర్య భవనం(సిపిఎం ఆఫీసు)లో ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు నిర్వహించినట్లుగా అల్లూరిసీతారామరాజు, భగత్‌సింగ్ సేవా విజ్ఞాన కేంద్రం ట్రస్టు ఛైర్మన్ బి.బలరాం తెలిపారు. ఈ క్యాంపులో 100 మంది పేషెంట్లు వినియోగించుకున్నట్లుగా తెలిపారు. 3 నెలలకు 300 పెట్టి మందులు కొనగోలు చేయలేని వృద్ధులకు, వికలాంగులకు వసుధ ఫౌండేషన్ తరపున ఉచితంగా మందులు అందజేసినట్లుగా కో ఆర్డినేటర్ ఇందుకూరి ప్రసాదరాజు తెలిపారు. ఈ క్యాంపులో వైద్య సేవలందించిన ప్రముఖ వైద్యులు డాక్టర్ సందీప్‌వర్మ, సత్యనారాయణ రాజు, ఇతర డాక్టర్లకు ప్రత్యేక ధన్యవాదములు, కృతజ్ఞతలు తెలియజేశారు. తదుపరి క్యాంప్ నవంబరు 24న జరుగుతందన్నారు. అందరూ వినియోగించుకోవాలని కోరారు.

ఉచిత గుండె మెడికల్ క్యాంప్: గుండె జబ్బులున్న చిన్నపిల్లలకు ఉచిత మెడికల్ క్యాంప్ ఈనెల 27న మంగళవారం మెంటేవారితోటలోని పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో అల్లూరి సీతారామరాజు, భగత్‌సింగ్ సేవా విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఇందుకూరి ప్రసాదరాజు తెలిపారు.



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు సందీప్‌వర్మ

జ్వరం, వాంతులతో బాలిక మృతి

దుంపగడపలో పెరుగుతున్న జ్వర బాధితులు

చోద్యం చూస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి - ఆకివీడు



ఇంతకాలం జ్వరాలు అనుకున్నాం కానీ ఇప్పుడు ప్రాణమేపోయింది. అధికారుల నిర్లక్ష్యమా, ప్రకృతి వైపరీత్యమా? ఏది ఏమైనా నిండు భవిష్యత్తు ఉన్న చిన్నారి జీవితం కోల్పోయింది. విషయంలోకి వెళితే.. స్థానిక ప్రభుత్వాసుపత్రి సామాజిక ఆరోగ్య కేంద్రానికి జ్వరంతో వైద్యం కోసం వెళ్లి ప్రాణాలు పోగొట్టుకున్న వైనం ఆదివారం నెలకొంది. మండలంలోని దుంపగడప గ్రామానికి చెందిన నిడుమోలు రాఘవేంద్రరావు, అతని కుమార్తె దుర్గ(16) జ్వరంతో బాధపడుతున్నారు. ఆ పరిస్థితులలో శనివారం మధ్యాహ్నం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రానికి వైద్యం కోసం వెళ్లారు. వెళ్లిన కొద్దిసేపటికి వారిని అక్కడ డాక్టర్ ఇన్ పేషెంట్లుగా జాయిన్ చేసుకున్నారు. ఆ వెనక వారికి వైద్యం ప్రారంభించారు. అప్పటికే చాలా సమయం గడిచింది. వైద్యంలో భాగంగా రెండు ఇంజక్షన్ చేశారని చెప్పారు. ఆ తర్వాత కొద్ది సేపటికి దుర్గకు ఆరోగ్య పరిస్థితి మరింత క్షీణించింది. వాంతులు, విరోచనాలు, నోటిలో నుంచి నురగలు ప్రారంభమయ్యాయి. ఈ స్థితిలో వైద్యం చేస్తున్న డాక్టర్ మారిపోయారు. డ్యూటీ డాక్టర్ మరొకరు వచ్చారు. అప్పటికే పరిస్థితి మారిపోయింది. ఈ స్థితిలో మరింత ఉన్నత వైద్యం కోసం ఏలూరు తీసుకెళ్లవలసిందిగా డాక్టర్లు సలహా ఇచ్చారు. ఆమేరకు దుర్గను అంబులెన్సులో తీసుకొని బయలుదేరారు. ఆకివీడు దాటి నాలుగు కిలోమీటర్లు వెళ్లేసరికి పరిస్థితి మరింత విషమంగా మారడంతో వెనక్కి తీసుకొచ్చి స్థానిక ప్రయివేట్ హాస్పిటల్‌కి తీసుకెళ్లారు. అయితే అప్పటికే దుర్గ ప్రాణాలు కోల్పోయిందని డాక్టర్లు ధృవీకరించారు. ఇదిలా ఉండగా డాక్టర్లు ఇచ్చిన ఇంజక్షన్ల వల్లే రియాక్షన్‌తో మా అమ్మాయి ప్రాణం పోయిందని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు. తన కూతురు మరణానికి ప్రభుత్వ వైద్యులు చేసిన ఇంజక్షన్లే కారణమని తల్లి ఆరోపిస్తున్నారు. ఏదిఏమైనా గత కొంతకాలంగా దుంపగడప గ్రామంలో ప్రజలను సుమారు 20 రోజులుగా జ్వరాలు, వాంతులు, నొప్పులు సమస్యలు పీడిస్తున్నప్పటికీ ఈరోజుకి రోగం ఏమిటో నిర్ధారించలేకపోయారు. రోగం ఏమిటి అని అడిగితే తగ్గిపోతుందని వైద్యులు అంటారే తప్ప రోగం పేరు చెప్పలేని పరిస్థితిలో ఉన్నారు వైద్యులు. కాగా గ్రామంలో ప్రస్తుతం ప్రతి ఇంటికీ ఒకరు జ్వరంతో బాధపడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యాధి తీవ్రత గుర్తించకుండా ప్రభుత్వ వైద్యులు నిర్లక్ష్యం వహించడం వల్లే ప్రాణాలు పోతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు.

శాంతికి జాతీయ ప్రతిభా పురస్కారం

నరసాపురం: స్థానిక శ్రీవైఎన్ కళాశాలలోని శ్రీజివిఆర్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఎడ్యుకేషన్(బిఇడి కళాశాల) ప్రిన్సిపల్ డాక్టర్ పిట్టా శాంతికి జాతీయ ప్రతిభా పురస్కారమును గుంటూరుకు చెందిన సదరన్ ప్రయివేటు లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ ప్రదానం చేసింది. గుంటూరులోని ఆంధ్ర క్రైస్తవ కళాశాల అసెంబ్లీ హాల్‌లో కృష్ణ-గుంటూరు జిల్లాల లెజిస్లేటివ్ కౌన్సిల్ మెంబెర్ కెఎస్.లక్ష్మణ రావు, గుంటూరు తూర్పు ఎంఎల్‌ఎ నసీర్ మహమ్మద్, గుంటూరు పశ్చిమ ఎంఎల్‌ఎ గల్లా మాధవి, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య రత్నషీలామణి, ఎసి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.మోజెష్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఇసి మెంబర్, కన్నా విద్యాసంస్థల ఛైర్మన్ కన్నా మాష్టారు చేతుల మీదుగా ప్రిన్సిపల్ డాక్టర్ పిట్టా శాంతికి ఈ జాతీయ ప్రతిభా పురస్కారమును అందజేశారు. ఈ సందర్భంగా శ్రీవైఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ రావు, బిఇడి. కళాశాల కరెస్పాండెంట్ కానూరి స్వామి నాయుడు అవార్డు గ్రహీతను అభినందించారు.

సిమెంట్ రోడ్లపైనే మళ్లీ రోడ్లు..!

ప్రజాప్రతినిధులను తప్పుదోవ పట్టిస్తున్న అధికారులు!


అధ్వానంగా అరుంధతీపేట రహదారి

ప్రజాశక్తి - వీరవాసరం

అధికారుల తప్పుడు వైఖరితో సిమ్మెంటు రోడ్డుపై సిమ్మెంటు రోడ్డు వేసేందుకు గ్రామసభలో తీర్మానించారు. వీరవాసరంలో నిర్వహించిన జాతీయ ఉపాధిహామీ చట్టం పనులు ఆమోదంలో భాగంగా నిర్వహించిన గ్రామసభలో కలెక్టర్ ఉండగా సిమ్మెంటు రోడ్డుపై సిమ్మెంటు రోడ్లు వేస్తున్నామంటూ అధికారులు నిసిగ్గుగా ప్రకటించడం అధికారుల వైఖరికి అద్దంపడుతుంది. వాస్తవాలను గ్రహించిన భీమవరం ఎంఎల్‌ఎ పులపర్తి రామంజనేయులు(అంజిబాబు) గ్రామసభలో ప్రతిపాదించిన సీసీ రోడ్లని రద్దు చేయాలంటూ పంచాయతీరాజ్ డిఇ గుద్దటి స్వామినాయుడును ఆదేశించారు. సుమారు రూ.37 లక్షలతో ఏడు సీసీ రోడ్లను ఎంఎల్‌ఎ ప్రతిపాదించారంటూ గ్రామసభలో తీర్మానం పెట్టారు. వాస్తవానికి వీటిలో కొన్ని రోడ్లు గత ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్ మండల పరిషత్ నిధులతో సీసీ రోడ్లపై సీసీ రోడ్లు వేసేందుకు ప్రతిపాదించగా అవి నేటికీ ఇంకా పనులు ప్రారంభం కాలేదు. అయితే ఆ రోడ్లన్నీ పనులు జరుగుతున్నాయంటూ తీర్మానంలో ప్రతిపాదించడం గమనార్హం. వీటిలో కొన్ని సీసీ రోడ్లు వెంబడి సీసీ డ్రైన్ నిర్మించాల్సిన అవసరముంది. సీసీ డ్రైన్ అవసరాన్ని పక్కనపెట్టి అధికారులు క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలించకుండా సీసీ రోడ్లను ప్రతిపాదించడం పట్ల అధికారుల నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుంది. వీరి వైఖరితో నిధులు దుర్వినియోగం తప్ప సమస్య పరిష్కారమవ్వని దుస్థితి నెలకొంది.

సీసీ రోడ్లపై సీసీ రోడ్లు ఎందుకు వేస్తున్నారంటూ ఎంఎల్‌ఎ అంజిబాబు డిఇ స్వామినాయుడును ప్రశ్నించడంగా తాను కూడా పరిశీలించాల్సి ఉందటూ సమాధానం చెప్పడం గమనార్హం. స్వాతంత్రం వచ్చి డబ్భై సంవత్సరాలు దాటిన తరువాత కూడా ఇప్పటికీ గ్రామంలో కొన్ని రహదారులు మట్టి రోడ్లుగానే ఉన్నాయి. అవేమి అధికారులకు కానరావడం లేదు. వీరవాసరం గ్రామానికి చెందిన సదరు డిఇ స్వామినాయుడుకే స్థానిక పరిస్థితుల పట్ల అవగాహన లేకపోతే ఇతర అధికారుల పరిస్థితి ఏంటంటూ


సీసీ రోడ్డు వేయాలని తీర్మానించిన సీసీ రోడ్డు

గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. డిఇ ఒకే ప్రాంతంలో ఏడు సీసీ రోడ్లపై మరోసారి సీసీ రోడ్లు వేసేందుకు ఎంఎల్‌ఎ అంజిబాబును ఉద్దేశపూర్వకంగానే తప్పుదోవ పట్టించినట్లు తెలుస్తుంది. స్థానిక కూటమి నాయకులకు కూడా ఉపాధి హామీ చట్టం మెటీరియల్ కాంపొనెంట్ నిధులతో గ్రామసభ ఆమోదం ద్వారా చేపట్టనున్న పనులపై అవగాహన లేకపోవడంతో అధికారులు తమకు అనుకూలంగా మార్చుకుని, వారి ఇష్టానుసారంగా చేపట్టే పనుల వివరాలను సిద్ధం చేసినట్టు తెలుస్తుంది. గ్రామంలో అత్యవసరమైన పనుల జాబితాను గ్రామసభ ముందుంచి, గ్రామస్తులతో చర్చించిన తరువాత ప్రాధాన్యతా క్రమంలో పనులకు తీర్మాణాలు ఆమోదించాల్సి ఉండగా గ్రామస్తులతో సంబంధం లేకుండా అధికారులు ముందస్తుగా సిద్ధం చేసుకున్న పనుల జాబితాను సభలో చదివి వాటిపై ఎటువంటి చర్చలేకుండానే సభను అర్ధాంతరంగా ముగించడంతో గ్రామస్తులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులను తప్పుదోవ పట్టించి నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించిన పనుల ఆమోదం తీసుకొచ్చిన అధికారులపై ఫిర్యాదు చేయడానికి గ్రామస్తులు సిద్ధమవుతున్నారు.

ఆపన్నులకు ఆసరాగా 'మానవత'

ప్రజాశక్తి - ఆచంట

ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ముందుంటుందని ఆ సంస్థ మండల శాఖ అధ్యక్షులు కక్కుల లీలాప్రసాద్ అన్నారు. ఆచంట మండల మానవతా సేవాసంస్థ ఆధ్వర్యంలో స్థానిక భవ్యభారతి స్కూల్ ఆవరణలో మండల శాఖ అధ్యక్షులు కక్కుల లీలా ప్రసాద్ అధ్యక్షతన ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిసర గ్రామాలైన కొడమంచిలి, పెనుమంచిలి, వేమవరం గ్రామాలలో సభ్యత్వాలు పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ఈనెలలో జరిగిన దంతవైద్య పరీక్షలు, ప్రభుత్వ ఆసుపత్రిలో బేబీకిట్, పండ్లు తదితర వివరాలు సభ్యులకు తెలియజేశారు. ఈనెల 17వ తేదీన జరిగిన మానవత శాంతి ర్యాలీ కార్యక్రమానికి సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. వచ్చే నెలలో 5వ తేదీన గురుపూజోత్సవం జరుపుటకు, వేమవరంలో పాఠశాల విద్యార్థులకు దంతపరీక్షలు నిర్వహించుటకు తీర్మానం చేయుట జరిగింది. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు బొక్కా రామకృష్ణ, రీజియన్ కన్వీనర్ బుద్ధిరాజు విద్యాసాగర్, మండల చైర్మన్ సుంకరి అంజిబాబు, కో చైర్మన్ వేండ్ర శ్రీనివాస్, డైరెక్టర్, బోర్డు డైరెక్టర్ వేమూరి నాగేశ్వరరావు, ఆత్మీయ సహకార కమిటీ సభ్యులు కొమ్మనపెద్ది సూర్యనారాయణ మూర్తి శర్మ(మయూరి శర్మ) పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ లెటర్ అందజేత

ప్రజాశక్తి - నరసాపురం

మొగల్తూరు మండలం రామన్నపాలెం గ్రామ పంచాయతీ, పిప్పళ్ల వారి తోటకు చెందిన జరుగు సరస్వతి అనే ఆమె చాలా రోజులుగా మోకాళ్ల నొప్పులతో ఇబ్బంది పడుతుంది. చాలా ఆసుపత్రులకు తిరుగగా డాక్టర్లు సర్జరీ చేయాలని, దాదాపుగా రూ.4 లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. డబ్బు ఖర్చు పెట్టుకోలేని స్థితిలో నరసాపురం ఎంఎల్‌ఎ బొమ్మిడి నాయకర్‌ని కలిసి వారి సమస్య చెప్పుకున్నారు. వారి బాధ చూసి చలించిపోయిన నాయకర్ వెంటనే వారికి ఎల్‌ఒసి ద్వారా సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.2 లక్షల 60 వేలు మంజూరు చేయించి ఎంఎల్‌ఎ కార్యాలయంలో సిఎం రిలీఫ్ ఫండ్ లెటర్‌ను వారి భర్తకి అందించారు. అనంతరం ఆసుపత్రి యాజమాన్యానికి ఫోన్ చేసి తక్షణ వైద్యం చేసి వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని కోరారు. బందెల ఎలీషా, మేకల పరశు రామ్(అజా), అయితం చందు, ఆకన ప్రకాష్, తణుకుల నరేష్ పాల్గొన్నారు.

నాగరాజుకు పితృవియోగం

ప్రజాశక్తి - మొగల్తూరు

మాజీ జెడ్‌పిటిసి సభ్యులు, టిడిపి మొగల్తూరు మండల శాఖ అధ్యక్షులు గుబ్బల నాగరాజు తండ్రి గుబ్బల సుబ్బారావు(85) ఆదివారం మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. నరసాపురంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. సుబ్బారావుకు భార్య ధనలక్ష్మి, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నాగరాజు, కుటుంబ సభ్యులను టిడిపి నరసాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కొవ్వలి యతిరాజ రామ్మోహన్‌నాయుడు ఫోన్‌లో పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

విద్యార్థులకు ఉచిత బిఎస్‌సి కంప్యూటర్ విద్య

ప్రజాశక్తి - పెనుమంట్ర

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం జిల్లెళ్లమూడిలోని మాతృశ్రీ ఓరియంటల్ కాలేజ్ నిరుపేదలు, ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం ఉచిత బిఎస్‌సి కంప్యూటర్ సైన్స్(ఆనర్స్) ప్రోగ్రామ్‌ను అందిస్తోందని ఒక ప్రకటనలో ప్రిన్సిపల్ తెలిపారు. సెలెక్ట్ అయిన విద్యార్థులకు కళాశాలలో ఉచిత వసతి, భోజనం, బాలురకు, బాలికలకు విడివిడిగా ప్రత్యేకంగా అందిస్తారని అన్నారు. తాజా కంప్యూటర్ సైన్స్ నైపుణ్యాలు, ప్రధానమైన విలువలు బోధించడం జరుగుతుందన్నారు. జావా, డేటాసైన్స్, మొబైల్ డెవలప్‌మెంట్ వంటి అత్యాధునిక సాంకేతికతలతో పాటు, కోర్సు పూర్తిచేసిన వారికి ప్లేస్‌మెంట్ ఉందని వెల్లడించారు.

పింక్స్ ఎన్ బ్లూస్ బ్యూటీపార్లర్ ప్రారంభం

ప్రజాశక్తి - భీమవరం టౌన్

భీమవరం జెపి రోడ్డులోని ఎస్‌ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల వద్ద చంటిరాజు ప్లాజాలో నూతనంగా ఏర్పాటు చేసిన పింక్స్ ఎన్ బ్లూస్ బ్యూటీపార్లర్‌ను భీమవరం ఎంఎల్‌ఎ పులపర్తి రామాంజనేయులు, పి.గన్నవరం ఎంఎల్‌ఎ గిడ్డి సత్యనారాయణ, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ చోటా కె.నాయుడు, పింక్స్ ఎన్ బ్లూస్ అధినేత చోట సీతాదేవి ప్రారంభించారు. ఎంఎల్‌ఎలు అంజిబాబు, సత్యనారాయణ మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న భీమవరం పట్టణంలో ప్రసిద్ధి గాంచిన సంస్థ పింక్స్ ఎన్ బ్లూస్ ఫ్రాంఛైజీని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. చోటా కె నాయుడు మాట్లాడుతూ భీమవరంలో ఎప్పటినుంచో బ్రాంచ్ ఏర్పాటు చేయాలని భావించామని, ఆ కోరిక ఇప్పటికి నెరవేరిందని అన్నారు. ఇప్పటివరకు వందకుపైగా బ్రాంచ్లను ఏర్పాటు చేశామని, త్వరలో మరిన్ని బ్రాంచ్లు ప్రారంభమవుతాయని పింక్స్ ఎన్ బ్లూస్ అధినేత సీతాదేవి చెప్పారు. తాము మొదటి బ్రాంచ్ అమలాపురంలో ప్రారంభించామని, రెండవ బ్రాంచ్‌ను భీమవరంలో ప్రారంభించడం ఆనందంగా ఉందని బ్రాంచ్ పార్ట్నర్స్ మద్దాల రాజా, నిమ్మన సతీష్, సిరి, రమ చెప్పారు. కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, జనసేన పట్టణ అధ్యక్షులు చనమల్ల చంద్రశేఖర్, మంతెన కనకదుర్గ ప్రసాద రాజుతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

ప్రజాశక్తి - తణుకు



మండలంలోని మాజేటి వారి వీధిలో నివాసముంటున్న వగ్గి జ్యోతి అలియాస్ హిమబిందు భర్త వానపల్లి మణికంఠతో మనస్పర్థలు కారణంగా ఈనెల 20వ తేది సాయంత్రం 6.30 ని॥లకు ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయినట్లు ఆమె తల్లి తణుకు టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. తణుకు టౌన్ పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేశారు. ఆమె ఆచూకీ ఎవరికైనా తెలిసిన ఎడల తణుకు టౌన్ పోలీస్‌స్టేషన్ సిఐ సెల్ నెం.9440796640, ఎస్ఐ సెల్ నెం.9154965934 కు తెలియజేయాలని తెలిపారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ : సిఐ

ప్రజాశక్తి - భీమవరం టౌన్

జిల్లాలో చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా చేసేందుకు జిల్లా ఎస్‌పి అద్నాన్ నయీమ్ అస్మీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా వున్న హోటల్స్, లాడ్జ్, క్లబ్స్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా పోలీసులు ఆదివారం తనిఖీ నిర్వహించారు. అలాగే జిల్లావ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని సూచించారు. దీనిలో భాగంగా ఆయా స్టేషన్ పరిధిలో సిఐలు, ఎస్ఐలు ప్రత్యేకంగా రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు.

'కష్టపడే వారికే పదవులు'

భీమవరం టౌన్ : టిడిపి కోసం కష్టపడ్డ వారికి నామినేటెడ్ పదవులు పార్టీ సంస్థ కేటాయించడం జరుగుతుందని టిడిపి జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు అన్నారు. ఆదివారం టిడిపి కార్యాలయంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి తోట సీతారామలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన భీమవరం పట్టణ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ భీమవరం పట్టణంలోని 39 వార్డులలో సమస్యలను స్థానిక ఎంఎల్‌ఎ పులపర్తి రామాంజనేయులు ద్వారా పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో పశ్చిమగోదావరి జిల్లా పార్టీ అధ్యక్షునిగా నియమితులైన మంతెన రామరాజును అభినందిస్తూ సత్కరించారు.భీమవరం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, గూడూరి సుబ్బారావు పాల్గొన్నారు.

గుండె జబ్బులకు చికిత్స

నరసాపురం : గుండె జబ్బులకు వయసుతో సంబంధం లేదని, ఛాతీ నొప్పి వస్తే వెంటనే వైద్యులని సంప్రదించాలని డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం నరసాపురం పట్టణంలోని లయన్స్ క్లబ్ హాల్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గుండె జబ్బుల ఉచిత చికిత్స మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని సత్యనారాయణ రావు ప్రారంభించి మాట్లాడారు. సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకి ఈ మెడికల్ క్యాంపు ఎంతగానో ఉపయోగపడిందన్నారు. ఈ మెడికల్ క్యాంపుకు విశేష ఆదరణ లభించిందని, లయన్స్ క్లబ్ సేవలను సత్యనారాయణ రావు కొనియాడారు. విజయవాడ స్వర సూపర్ స్పెషలిటీ హాస్పటల్ వైద్యులు 320 మందికి గుండె పరీక్షలు ఇసిజి, ఎకో గుండె స్కానింగ్ పరీక్షలు నిర్వహించారు. వీరిలో 50 మందికి యాంజియో గ్రామ్, స్టంట్లు, బైపాస్ సర్జరీలు ఉచితంగా చేస్తామని లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సుంకర రమేష్, సెక్రటరీ డి.చిట్టిబాబు, ట్రెజరరీ ఆర్. రామకృష్ణంరాజు, పులపర్తి ప్రతాప్ పాల్గొన్నారు.

26 నుంచి హైదరాబాద్‌కు బస్సు

నరసాపురం ఆర్‌టిసి డిపో మేనేజర్ సుబ్బన్న రెడ్డి

ప్రజాశక్తి - పెనుమంట్ర

ఈనెల 26వ తేదీ సోమవారం నుంచి నరసాపురం నుంచి పాలకొల్లు, మార్టేరు, ఆలమూరు, బ్రాహ్మణ చెరువు, రామేశ్వరం, అత్తిలి, పిప్పర, గణపవరం, నారాయణపురం, ఏలూరు, హనుమాన్ జంక్షన్, విజయవాడ, సూర్యాపేట మీదుగా హైదరాబాద్(బిహెచ్ఇఎల్)కు స్టార్ లైనర్ బస్సు సర్వీసు నడుస్తుందని నరసాపురం ఆర్‌టిసి డిపో మేనేజర్, అంతర్జాతీయ బాస్కెట్‌బాల్ క్రీడాకారులు సత్తి సుబ్బన్నరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మార్టేరులో మాట్లాడుతూ ఈ బస్సు హైదరాబాద్ చేరిన అనంతరం మరలా తిరిగి అదే రూటులో కొత్తగా వచ్చిన స్టార్ లైనర్ నాన్ ఎసి స్లీపర్ బస్సులను నరసాపురం డిపో వారు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. నరసాపురంలో రాత్రి 8 గంటలకు బయలుదేరి ఉదయం 6:30కు బిహెచ్ఇఎల్‌కు, రాత్రి 8 గంటలకు బిహెచ్ఇఎల్‌లో బయలుదేరి ఉదయం ఏడు గంటల పది నిమిషాలకు నరసాపురం చేరు విధంగా బస్సు సర్వీసును ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఇటీవల మార్టేరులో ఎపిఎస్ ఆర్‌టిసి కార్గో పార్సిల్ సర్వీసులు, రిజర్వేషన్ సర్వీస్‌లను ప్రారంభించామని, ప్రయాణికులు ఈ సర్వీస్‌లను సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ సత్తి సుబ్బన్న రెడ్డి కోరారు.

కొల్లేటి ప్రజల కోసమే వైద్య శిబిరాలు

ప్రజాశక్తి - ఆకివీడు

కొల్లేటి ప్రజలకు వైద్య సహాయం, సహకారం అందించడమే లక్ష్యంగా వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నామని లయన్స్ ఆర్‌సి గొంట్ల కృష్ణమూర్తి అన్నారు. ఆకివీడు లయన్స్ క్లబ్, ఆదర్శలయన్స్ క్లబ్, భీమవరంకు చెందిన ఐడియల్ విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి సంయుక్తంగా మండలంలోని సిద్దాపురం గ్రామంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని గుంట్ల కృష్ణమూర్తి ప్రారంభించి మాట్లాడారు. అనంతరం శిబిరంలో డాక్టర్ పి.కృష్ణచైతన్య వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో జోన్ ఛైర్మన్ వివి.కృష్ణంరాజు, గ్రామ సర్పంచి సిహెచ్.చిట్టిబాబు, ఉప సర్పంచి ఐ.నారాయణ రాజు, లయన్స్ క్లబ్ ప్రముఖులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 124 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు కంభంపాటి నరసింహం తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా కళ్లజోళ్లు అందజేస్తామన్నారు.

మట్టి విగ్రహాల పంపిణీ

ప్రజాశక్తి - ఉండి

పర్యావరణ పరిరక్షణకు నష్టం కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను నిషేధించి, కేవలం మట్టి వినాయక విగ్రహాలనే వాడాలని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణంరాజు, డాక్టర్ రంగరాజు అన్నారు. రాబోయే వినాయక చవితి పర్వదినం సందర్భంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఉచిత మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తామని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు పెన్మెత్స రామకృష్ణంరాజు, డాక్టర్ గాదిరాజు రంగరాజు తెలిపారు. ఆదివారం ఉండి మండలం కలిగొట్లలో మండల ఛైర్మన్ రుద్రరాజు యువరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాబోయే నెలలో చేపట్టవలసిన కార్యక్రమాలు గురించి చర్చించారు. అనంతరం శాఖా కార్యదర్శి రంగరాజుకు నాటక రంగం పరిశోధనలో డాక్టరేట్ వచ్చిన సందర్భంగా సత్కరించారు. ఈ సమావేశంలో కో చైర్మన్ దంగేటి రామలింగేశ్వరరావు, సాగిరాజు విజయ్, కె.నాగేశ్వరావు, మున్ని, సలహా బోర్డు సభ్యులు యశోదకృష్ణ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సాయి శ్రీనివాస్

ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఓటర్ల నమోదు వేగవంతం చేయాలి

ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షులు సాయి శ్రీనివాస్

ప్రజాశక్తి - భీమవరం

ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఉప ఎన్నికకు అవసరమైన ఓటర్ల నమోదు వేగవంతం చేయాలని ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఎల్.సాయి శ్రీనివాస్ అన్నారు. అర్హత గల ఉపాధ్యాయులు, అధ్యాపకులు అందరూ త్వరితగతిన నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. జిల్లా ఎస్‌టియు కార్యాలయంలో ఆదివారం ముఖ్యుల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ గత ఐదేళ్లగా ప్రభుత్వ విద్యా రంగంలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి త్వరలో జరగబోయే ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలలో ఉద్యమ సంఘాల అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా హక్కులను పరిరక్షించుకోగలమన్నారు. ఆరేళ్ల మధ్య కాలంలో మూడేళ్ల పాటు ప్రభుత్వ విద్యారంగ సంస్థలలో పనిచేసిన ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఓటర్ నమోదుకు అర్హులన్నారు. ఓటరు నమోదుకు సెప్టెంబర్ 3 చివరి తేదీ అని, అర్హత గల ఉపాధ్యాయులంతా తక్షణమే ఓటర్ నమోదును చేసుకోవాలని కోరారు. అధ్యక్షులు గుత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ మండల అధ్యక్ష, కార్యదర్శులు అంతా సోమవారం నుంచి మండల పరిధిలోని అన్ని పాఠశాలలు, కళాశాలలను సందర్శించి ఓటరు నమోదు పత్రాలను పంచాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సాయివర్మ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కెవి.రామచంద్రరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.దావీదు, జిల్లా ఆర్థిక కార్యదర్శి పివిడి ప్రసాద్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అడ్డాల కృష్ణ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో మొదటి మెట్టు అయిన ఓటరు నమోదును ఉద్యమ స్ఫూర్తితో ముందుకు నడిపించాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా భాద్యులు, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

200 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు పెంకుళ్లపాడు టిడ్కో గృహాల వద్ద శ్రీతిరుమల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. టిడ్కో గృహాలలో నివాసం ఉండే వారికి పాలకొల్లు శ్రీతిరుమల హాస్పిటల్ వైద్యులు డాక్టర్ వట్టూరి రమేష్, షుగర్ నిపుణులు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 200 మందికి పైగా పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యాతం రమేష్, పి.రవికుమార్, దొంగ ప్రసాద్ పాల్గొన్నారు.

వృద్ధులకు ఉచిత వైద్యసేవలు

తణుకు: సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, నిసా ఫౌండేషన్ వారు సంయుక్తంగా నిర్వహించు ఇంటింటికీ వైద్యం కార్యక్రమంలో భాగంగా ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ హుస్సేన్‌అహ్మద్, డాక్టర్ నిమ్మగడ్డ అచ్యుతరామయ్య ఆదివారం తణుకు, సజ్జాపురం, పైడిపర్రు ప్రాంతాల్లో పర్యటించి 8 మంది వృద్ధులకు ఉచిత వైద్యసేవలు అందించారు. సంఘ సభ్యులు షేక్ మస్తాన్ ఆర్థిక సహకారంతో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ కోశాధికారి అర్జి భాస్కరరావు, సభ్యులు గిరిజాల నాగేశ్వరరావు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ ఉచిత వైద్యసేవలు కోరువారు స్వయంగా గాని లేదా సెల్ నెం.9059290717, 9985343530 సంప్రదించగలరని తెలియజేశారు.

NAME CHANGE

I, **VALLURI VENKATESWARA RAO, S/O KRISHNAMURTHI** resident of d.no 3-8,NTR Center,Prathipadu village, Pentapadu mandalam,west godavari-534146.Have changed my name from **VALLURI VENKATESWARLU(AS PER PASSPORT)**(OldName)to**VALLURI VENKATESWARA RAO(AS PER AADHAR)**(New Name) Hence After all my documents **(PASSPORT etc)** and correspondence will continue with my new name **VALLURI VENKATESWARA RAO.**

CHANGE OF FATHER NAME

I, **VALLURI VENKATESWARA RAO, S/O KRISHNAMURTHI** resident of d.no 3-8,NTR Center,Prathipadu village,Pentapadu mandalam,west godavari-534146.Have changed my father name from **VALLURI KRISHNA MURTHY**(AS PER PASSPORT)(Old Name)to **VALLURI KRISHNA MURTHI**(AS PER AADHAR) (New Name) Hence After all my documents (PASSPORT etc) and correspondence will continue with my father new name **VALLURI KRISHNA MURTHI**

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) నరసాపురం, ప.గో.జిల్లా వారి కోర్టులో
ఐ.పి.నెం:15/2024

బిట్వీన్:-
పిటీషనర్లు
1). గుణ్ణం సత్యనారాయణ, తండ్రి: రాధాకృష్ణ, వయస్సు 47, నివాసం: డోరు నెం:2-4-23/1, భూపతి వారి వీధి, నరసాపురం, నరసాపురం మండలం, ప.గో.జిల్లా.
2). smt.గుణ్ణం సరోజ, భర్త: గుణ్ణం సత్యనారాయణ, వయస్సు 39 సం.లు, నివాసం: డోరు నెం:2-4-23/1, భూపతి వారి వీధి, నరసాపురం, నరసాపురం మండలం, ప.గో.జిల్లా.
వెర్సెస్
రెస్పాండెంట్లు :- 1). గూడవల్లి మురళీకృష్ణ, తండ్రి యస్.యస్.కోటేశ్వరరావు, వయస్సు: 49 సం.లు, క్రీమ్ హిల్స్ ఐస్ క్రీమ్ బిజినెస్, డోర్ నెం: 2-107, గుంటుపల్లి, ఇబ్రహీంపట్నం మండలం, ఎన్.టి.ఆర్.జిల్లా.
2.యరా శ్రీనివాస్, తండ్రి నాగేశ్వరరావు, వయస్సు: 42 సం.లు, డోర్ నెం: 1-626-73, 25.వ.వార్డు, వీవర్స్ కాలనీ, నరసాపురం, నరసాపురం మండలం, ప.గో.జిల్లా.
3). చాగంటి సుబ్బారావు@సురేష్, తండ్రి: కోటేశ్వరరావు, వయస్సు: 47 సం.లు, చాగంటి వారి మెరక, H/o.లక్ష్మ నేశ్వరం విలేజ్, నరసాపురం మండలం, ప.గో.జిల్లా,
4). పంజా కాంతారావు, తండ్రి: కృష్ణ, వయస్సు: 49 సం.లు, డోర్ నెం:3-1, పంజా వేమవరం, వీరవాసరం మండలం, ప.గో. జిల్లా.
5). పసుపులేటి సాయి, తండ్రి పసుపులేటి ప్రకాష్, వయస్సు: 49 సం.లు, డోర్ నెం: 5-7-8/B. నియర్ రాజేంద్ర జ్యుయల్లర్స్, నరసాపురం, నరసాపురం మండలం, ప.గో.జిల్లా.
6). కూనపరెడ్డి శ్రీనివాస్, తండ్రి సుబ్బారావు, వయస్సు: 50 సం.లు, డోర్ నెం: 29-3-26/3, సుబ్బారాయుడు గుడి దగ్గర, యాల్ల వారి స్ట్రీట్, పాలకొల్లు, పాలకొల్లు మండలం, ప.గో.జిల్లా,
7). మద్దుల వెంకట హరినాద్, తండ్రి ప్రసాద్, వయస్సు: 52 సం.లు, శానిటరీ సూపర్వైజర్, స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కాలేజ్, సీతారామపురం, నరసాపురం మండలం, ప.గో. జిల్లా.
8). ముచ్చెర్ల వీర వెంకట సత్యనారాయణ, తండ్రి విష్ణు మూర్తి వయస్సు: 57 సం.లు, డోర్ నెం: 11-4-153, పీచుపాలెం, H/o.నరసాపురం, ఎస్సార్ పెట్రోల్ బంకు ఎదురుగా, నరసాపురం మండలం, ప.గో.జిల్లా.
9). smt. మేడిది సౌభాగ్యం, భర్త నరసింహారావు, వయస్సు: 60 సం.లు, డోర్ నెం: 3-1-5/A, స్టేషన్ పేట, రైల్వే స్టేషన్ రోడ్డు, నరసాపురం, నరసాపురం మండలం, ప.గో.జిల్లా.
10). ది అఫీషియల్ రిసీవర్, వెస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్, డిస్ట్రిక్ట్ కోర్ట్ కాంప్లెక్స్, ఏలూరు.

పై నెంబరు ఐ.పి.నెం. 15/2024 లోని పిటీషనర్లు తమని ఇన్సాల్వెంట్స్‌గా ప్రకటించమని కోరుచూ పై నెంబరు పిటీషను దాఖలు చేసినందున ఇందు విషయమై ఎవరికైనా ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల ది.29-08-2024 .వ.తేదీన శ్రీ కోర్టు వారి ముందు స్వయంగా గాని, లేదా ప్లీడరు గారి ద్వారా గాని ఉదయం 10.30-ని॥లకు హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలియజేసుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమున తదుపరి గ్రంధము జరుపబడునని ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

యస్.కె.రామలింగేశ్వరరావు
పిటీషనర్లు తరపు న్యాయవాది పాలకొల్లు,
ఫోన్.నెం.9849132391

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 311/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**
అండ్
పజ్జూరి కోటేశ్వరరావు అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**
సమన్స్ టు:
D-1: పజ్జూరి కోటేశ్వరరావు, S/o. పెదముసలయ్య , డోర్ నెం. 2-69, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల వర్ధనరావు, S/o. చిరంజీవి, డోర్ నెం. 4-105, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించినను అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 29-08-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 23-08-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 335/2021

బిట్వీన్:
బ్యాంకు ఆఫ్ బరోడ, నరసాపురం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, నరసాపురం **-వాది**
అండ్
గాలి గీత అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**
సమన్స్ టు:
D-1: గాలి గీత, D/o. సామ్యూల్, డోర్ నెం. 4-12, హరిజనపేట, నవుడూరు, వీరవాసరం మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వరలక్ష్మి ఏసు, S/o. లోహిదాసు, డోర్ నెం. 24బి-3-14, 11వ వార్డు, రామయ్య హాస్పిటల్, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.

మీరు వాది బ్యాంక్ ఆఫ్ బరోడ, నరసాపురం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించినను అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 29-08-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 23-08-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 293/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**
అండ్
పితాని దుర్గాభవాణి అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**
సమన్స్ టు:
D-1: పితాని దుర్గాభవాణి, W/o. సత్యమూర్తి, డోర్ నెం. 4-31/3, అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల సూర్య వంశీధర్, S/o. చంద్రశేఖర్, డోర్ నెం. 4-109, అడవిపాలెం,యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించినను అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 29-08-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 23-08-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 331/2021

బిట్వీన్:
బ్యాంకు ఆఫ్ బరోడ, నరసాపురం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, నరసాపురం **-వాది**
అండ్
దాసరి అప్పలనర్సమ్మ అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**
సమన్స్ టు:
D-1: దాసరి అప్పలనర్సమ్మ, W/o. నారాయణరావు, డోర్ నెం. 25-10-10, 11వ వార్డు, 5వ వీధి, శంభునిపేట, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.

మీరు వాది బ్యాంక్ ఆఫ్ బరోడ, నరసాపురం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించినను అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 29-08-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 23-08-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 309/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**
అండ్
రేలంగి నర్సింహమూర్తి అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**
సమన్స్ టు:
D-1: రేలంగి నర్సింహమూర్తి, S/o. నాగయ్య, డోర్ నెం. 2-47, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: కట్టా మురళి, S/o. వెంకటేశ్వరరావు, డోర్ నెం. 5-104, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించినను అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 29-08-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 23-08-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 215/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**
అండ్
కట్టా పద్మావతి అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**
సమన్స్ టు:
D-1: కట్టా పద్మావతి, W/o. రాఘవులు, డోర్ నెం. 3-117, 4వ వార్డు, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: పజ్జూరి మోహనరాణి, W/o. రమేష్, డోర్ నెం. 19-5-11, 19వ బ్లాక్, బంగారువారిచెరువుగట్టు, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించినను అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 29-08-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 23-08-2024 ఫోన్: 08814-274628